
# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార మాస పత్రిక ⟷ చీఫ్ పేట్రన్ డా. పి.నారాయణ




ఆగస్టు 28న (బుధవారం) 'వైద్య నారాయణం'ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీకాంత్, ఆ కార్యక్రమంలో సిహెచ్ భాస్కర్‌రెడ్డి, డా॥ నరసింహారెడ్డి, డా॥ వీరనాగిరెడ్డి, డీసీహెచ్ఎస్ డా॥ పి. నిర్మలమ్మ, డా॥ జి. సుబ్రహ్మణ్యం, పట్టాభిరామిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి

## 'వైద్య నారాయణం' తో ప్రజలకు ప్రయోజనం

### -జిల్లా కలెక్టర్ శ్రీకాంత్

నారాయణ ప్రాంతీయ వైద్యశాల నుంచి వైద్య సమాచార పత్రికను తేవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ శ్రీశ్రీకాంత్ పేర్కొన్నారు. ఇది ప్రజలకు అవగాహనతో పాటు ప్రయోజనాన్ని కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. నారాయణ వైద్యకళాశాలలో బుధవారం (ఆగస్టు 28) వైద్య నారాయణం పత్రికను ఆవిష్కరించారు. మొదటి ప్రతిని ఐఎంఏ అధ్యక్షుడు డా॥ ఏవీ సుధాకర్‌రావుకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తాను థాయ్ లాండ్ వెళ్లినప్పుడు ఒక విభాగంలోనే 20 పత్రికలను ప్రచురించడం గమనించాను. దాని వల్ల ఆయా విభాగాల గురించి మంచి అవగాహన కలుగుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చిన్న సమస్యలను పరిష్కరించడంలేదు. దానివల్ల ఆ భారం నారాయణ వంటి ప్రాంతీయ వైద్యశాలలపై పడుతోంది. ఆరోగ్య భీమాపై అవగాహన పెరిగినప్పుడు ఖర్చు ఉండదు. ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతోంది. ఆరోగ్యశ్రీ

మిగతా 5లో..



కలెక్టర్ శ్రీకాంత్, డా॥ .జి.సుబ్రహ్మణ్యం, డా॥ విజయ్‌కుమార్, సిహెచ్. భాస్కర్‌రెడ్డిల ప్రసంగాలు


యాంత్రిక అద్భుతాలు - 2లో..

డెక్సా స్కాన్, 30 డబ్ల్యూ స్ఫింక్స్

శస్త్ర విజయాలు - 3లో..

మూర్ఛ రోగి గొంతులో ఇరుక్కున్న బ్రష్

ప్రశ్నకు సమాధానం - 4లో..

కిడ్నీలో రాళ్లు ఉంటే పాలు తాగొచ్చా!

తెలుసుకుందాం - 5లో..

కామెర్లు ప్రమాదకారి

కొత్త బలగం - వైద్య ఆచార్య -6లో..




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీసీహెచ్ఎస్ డా॥ పి. నిర్మలమ్మ. చిత్రంలో కలెక్టర్ శ్రీకాంత్, పలువురు ప్రముఖులు


సెప్టెంబరు 2013 | ఎడిటర్- ఫయాజ్ | వెల అమూల్యం

# డెక్సా స్కాన్


స్కానింగ్‌లో విశ్లేషణ రూపాలు

డెక్సా స్కాన్ యంత్రం

ఇది యాంత్రిక యుగం. వ్యాధి నిర్ధారణలో వీటి పాత్ర అమోఘం. గతంలో కీలకమైన కేసుల విషయంలో డాక్టర్లు ఎన్నో ప్రయాసలకోర్చేవారు. ఇప్పుడు వీటి రాకతో ఎంతో ఖచ్చితత్వం, సౌలభ్యం చేకూరింది. అటువంటిదే డెక్సాస్కాన్. ఎముకల సమస్యలను విశ్లేషించడంలో ఇదో సంజీవని. మాంత్రికుని చేతిలో మంత్రదండం. నారాయణ ఆస్పత్రికి ఇదో ఆభరణం. రోగుల పాలిట అద్భుత యంత్రం.

- ఎముకల సాంద్రత మిషన్ (DEXA SCAN)
- అధునాతన ఎముకల స్కానింగ్ మిషన్
- దీని ద్వారా ఎముకల సాంద్రతను, వాటి నిర్మాణాన్ని ఖచ్చితంగా తెలుసుకొనవచ్చు.
- వృద్ధాప్యంలో వచ్చే ఎముకల జబ్బు Osteoporosis (డొల్లతనం) వ్యాధిని నిర్ధారించి దాని వలన జరగబోయే పరిణామాలను చెప్పవచ్చు.
- వెన్నెముకలోని ఎముకల జబ్బులను గుర్తిస్తుంది.
- పొడవైన కాలి ఎముకలలో ఉండేటువంటి బలహీనమైన వాటిని గూర్చి కూడా విశదంగా తెలుసుకొనవచ్చు.
- ఎముకలు విగినపుడు వాటిని సరిచేయుటకు జరిగే చికిత్సలో అమర్చేటువంటి ఇంప్లాంట్స్ ను ఎక్కడ ఖచ్చితంగా బిగించాలి అనేటువంటి ఎముక భాగాన్ని గుర్తించవచ్చు.
- ఎముకల సాంద్రతను బట్టి భవిష్యత్తులో వచ్చే ఎముకల ఇబ్బంది గూర్చి తెలియజేస్తుంది.
- ఎముక నిలువు, అడ్డుకోత నిర్మాణాన్ని ఖచ్చితంగా తెలుసుకొనవచ్చు.
- శరీర నిర్మాణంలో ఎముకల బరువు శాతం, కొవ్వు శాతం, ఇతర కండరాల బరువు శాతాన్ని కూడా నిక్కచ్చిగా తెలుసుకొనవచ్చు.
- చిన్న వయస్సు నుంచి ఎముకల ఎదుగుదల సక్రమంగా ఉందా లేదా అనేది కూడా నిర్ధారిస్తుంది.

# యాంత్రిక అద్భుతాలు


## 30డబ్ల్యూ స్ఫింక్స్




ఒకప్పుడు మనం ప్రతిదానికి చెన్నైకు వెళ్లాల్సివచ్చేది. ఎక్కువ మొత్తాన్ని చెల్లించడంతో పాటు వ్యయప్రయాసలు తప్పేవికావు. ఇప్పుడా బాధలేదు నెల్లూరు వాసులకు. లేజర్ వైద్యరంగంలో ఒక సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. యూరాలజీలో కూడా లేజర్ వలన అనేక ఉపయోగాలు ఉన్నాయి. ప్రోస్టేట్ వ్యాధులు, మూత్రపిండాల్లో రాళ్లకు లేజర్ ద్వారా చికిత్స చేయవచ్చు. మూత్రపిండాల్లో రాళ్లకు అనేక పద్ధతులలో చికిత్స చేయవచ్చు. కీహోల్ (PCWL), యూరెటెరో చికిత్స ద్వారా ఇప్పటి వరకు కిడ్నీలో రాళ్లకు చికిత్స చేస్తున్నారు. ప్రస్తుతం RIRS (రెట్రోగ్రేడ్ ఇంట్రా రీనల్ సర్జరి) అనే అధునాతన పద్ధతి అందుబాటులోకి వచ్చింది. ఇందులో ఎండోస్కోపి (ఫ్లెక్సిబుల్ యురిటిరోస్కోప్) ఉపయోగించి మూత్ర ద్వారం నుంచి మూత్రపిండంలోనికి వెళ్లి రాళ్లను లేజర్ కిరణాలతో కరిగించి వేస్తుంది. ఇందులో రోగికి ఎటువంటి కోతగాని రంధ్రంగాని లేకుండా చికిత్స చేయవచ్చు. ఈ సదుపాయం కోస్తాంధ్రలో ప్రప్రథమంగా నారాయణ ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులోకి వచ్చింది. అత్యాధునికమైన 30W స్ఫింక్స్ (Sphinx) లేజర్ యంత్రాన్ని ఐరోపా నుంచి దిగుమతి చేసుకున్నారు. ఇది ఖర్చుతో కూడుకున్న చికిత్స. అయినప్పటికి నారాయణ ఆసుపత్రిలో యాభై శాతం తక్కువ ఖర్చుతో చేస్తున్నారు. ఆపరేషన్ కోత భయం ఉన్నవాళ్లు, గుండె జబ్బులు ఉన్నవాళ్ళు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు.

# మూర్ఛ బాధితురాలి గొంతులో ఇరుక్కున్న బ్రష్


**సమస్య:** బ్రష్ గొంతులో ఇరుక్కుపోయింది
**ఎక్కడ:** చెవి కింది భాగం మీదుగా
మెడ వెనుక వైపు
**ఎలా:** బ్రష్ చేస్తున్నప్పుడు ఫిట్స్ రావడంతో
**ఎవరీమె:** వింజమూరు మండలం
లెక్కలవారిపాలెం మహిళ
**ఆ తర్వాత:** నారాయణ ఆస్పత్రికి తెచ్చారు
**ఏం చేశారు:** డాక్టరు శ్రీనివాస్ బ్రష్ ప్రాంతాన్ని తేల్చారు
**ఆపరేషన్:** 3గంటల పాటు చేశారు
**ఎవరెవరు:** డాక్టర్లు కృష్ణచైతన్య, గోపాలకృష్ణ,
కిషోర్, చైతన్యప్రదీప్
**ఏమైంది:** ఆపరేషన్ సక్సెస్
**రోగి:** ప్రాణం నిలిచింది. బంధువులు ధన్యవాదాలు తెలిపారు.



చెవి కింది భాగం మీదుగా మెడ వెనుక వైపు ఇరుక్కున్న బ్రష్ (ఇన్‌సెట్‌లో) బాధితురాలు

# శస్త్ర విజయాలు

# కడుపు నుంచి బయటకొచ్చిన మటన్ ముక్క



పేగుల నుంచి బయటకు పొడుచుకొచ్చిన సన్నటి మటన్ ఎముక

**సమస్య:** పొత్తి కడుపు నుంచి ఎముక బయటకు వచ్చింది
**ఎలా:** మటన్ తింటున్నప్పుడు సన్నటి ఎముక నోట్లోకి జారింది
**ఆ తర్వాత:** పేగుల ద్వారా లోపలికి వెళ్లింది
**ఏమైంది:** కడుపునొప్పి, జ్వరం, వాంతులు కడుపులో చీము చేరింది
**దీన్ని:** పెరిటోనిటిస్‌ని తేల్చారు
**ఏం చేశారు:** ఎముకను తీసేసి చిన్నపేగు రంధ్రాన్ని మూసేశారు
**ఎవరు:** డాక్టరు శ్రీరామ్ సతీష్ ప్రాణాపాయం తప్పించారు
**రోగి, బంధువులు:** ధన్యవాదాలు తెలిపారు

## స్పందన

వైద్యో నారాయణో హరి అని మన పెద్దలు ఊరికే అనలేదు. రోగికి వచ్చే వ్యాధులతో పాటు కొన్నిసార్లు ప్రాణాపాయం నుంచి వారు కాపాడుతారు. అలాంటివి కొన్ని అప్పుడప్పుడు జరుగుతుంటాయి. అటువంటిది మచ్చుకు ఒకటి. అదేంటో మీరే చదవండి. నెల్లూరు జిల్లా సూళ్లురుపేటకు చెందిన 35ఏళ్ల మహిళ మూడు నెలల క్రితం టాయిలెట్స్‌కు ఉపయోగించే యాసిడ్‌ను తాగింది. దీని వలన ఆహారం తీసుకోలేక, కనీసం ఎంగిలి కూడా మింగలేని పరిస్థితిలో నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి వచ్చింది. ఆసుపత్రిలోని జీర్ణకోశ శస్త్ర చికిత్స వ్యాధి నిపుణులు డా॥ తిరునావుక్కరసు ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అన్నవాహిక ముడతపడినట్లు ధృవీకరించి శస్త్ర చికిత్స అవసర మని నిర్ధారించారు. అత్యంత క్లిష్టమైన ఈ ఆపరేషన్ ను సుమారు 6గంటల సేపు శ్రమించి చెడిపోయిన పేగును తొలగించారు. దాని స్థానంలో కొత్తపేగును అమర్చి శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. అరుదైన ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసినందుకు ఆసుపత్రి యాజమాన్యం వైద్యబృందానికి అభినందనలు తెలిపింది. రోగి నోటి ద్వారానే ఆహారం తీసుకునేలా చేయడంతో రోగి ,ఆమె బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశ్నకు సమాధానం

**ప్రశ్నకు ప్రశ్న సమాధానం కాదు.సరైన వివరణతో కూడిన అవగాహన ఎంతో ఊరటనిస్తుంది. అందరికి అవగాహన కలిగించే ఈ వేదికలో ఎన్నో సమాధానాలు లభిస్తాయి. ఇది మీకోసమే.**

- సురేష్, గూడూరు

నా వయస్సు 19 ఏళ్లు. నేను డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాను. రోడ్డు మీద అకస్మాత్తుగా పడిపోతే ఫిట్స్ అన్నారు. దీనికి మందులు ఎలా వాడాలి ?

డా॥ యస్.యస్ సంపత్ కుమార్, న్యూరాలజిస్ట్

రోగనిర్ధారణ తరువాత కనీసం రెండుమూడేళ్లు ఒక్కరోజుకూడా విడవకుండా మందులు వాడుతూ వస్తే మూర్ఛవ్యాధి 75 నుంచి 80 శాతం రోగులలో పూర్తిగా నయమవుతుంది మిగతా 25 నుంచి 20 శాతం రోగులకు శస్త్ర చికిత్స ద్వారా నయం చేయవచ్చు. వాడే మందులు ఒక్క రకమైన బిళ్లలు మాత్రమే వాడితే వ్యాధి బాగా తగ్గుతుంది. రెండు మూడు రకాల మాత్రలు వాడడం వల్ల దుష్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

- జి. శ్రీనివాసులు, కొండాయపాళెం

అధికంగా అనుమానం మానసిక వ్యాధి లక్షణమా ?

డా॥ కృష్ణమూర్తి, మానసిక వ్యాధి నిపుణులు

కొంత వరకు అనుమానం మనిషి సహజ లక్షణం. అమితంగా అనుమానించడం, దాని వల్ల నిత్య జీవితంలో మార్పులు రావడం, చేసే పని పై శ్రద్ధ లేక పోవడం, అనుమానం వలన వచ్చే అమితమైన కోపం, అనుమానం వలన కలిగే కుటుంబ సమస్యలు ఒక వ్యాధి లక్షణం కావచ్చు. దీనికి సరైన అవగాహన, ఉపదేశం , మందులతో చికిత్స వంటివి చేసి తగ్గించుకోవచ్చు.

- యస్. సుభాషిణి, పొదలకూరు

నొప్పివస్తే చెవిలో మందు వేసుకోవచ్చా ?

డా॥ కృష్ణచైతన్య, చెవి, ముక్కు, గొంతు విభాగం


చెవిలో నొప్పివస్తే చెవిలో మందు వేయకూడదు, చెవిలో గుబిలి తీయటానికి ఇయర్ బడ్స్ వాడకూడదు, చెవిలో హైడ్రోజన్ పెరాక్సైడ్ వంటి ద్రవాలు డాక్టర్ సలహో లేకుండా వాడరాదు. ఈకలు, పిన్నులు వంటి వాటిని చెవిలో దురదకు వాడకూడదు. చిన్నపిల్లల్లో చెవులు శుభ్రం చేయడానికి దూదిపుల్లకాని, అలాగే టవల్ సన్నగా చేసి తిప్పడం వంటివి చేయకూడదు. చెవిలో చీమలు పోయినపుడు కొబ్బరినూనె మాత్రమే వాడాలి.

- రమణారెడ్డి, కావలి

మూత్రపిండాలలో (కిడ్నీ) రాళ్లు ఉన్నవాళ్ళు కాల్షియం ఉన్న ఆహారపదార్థాలు, పాలు వంటివి తీసుకోవచ్చా?


డా॥ సూర్యప్రకాష్, యూరాలజిస్ట్

మూత్రపిండాలలో రాళ్ళు పలు రకాల పదార్థాలతో తయారతాయి. అందులో ముఖ్యమైనది కాల్షియం. అందువలన కాల్షియం ఉన్న ఆహారపదార్థాలు తీసుకోకూడదు అన్నది అపోహ. ప్రకృతి పరంగా లభించే కాల్షియాన్ని ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలి. పాలు వంటివి ఎందుకనగా సరిపడినంత కాల్షియం ఆహారంలో లేకపోయినా మూత్రపిండంలో రాళ్ళు ఏర్పడుతాయి. కానీ కాల్షియం మాత్రలు తీసుకోకూడదు. వీటి వలన రాళ్ళు ఏర్పడడం ఎక్కువవుతుంది. కాబట్టి ప్రకృతి పరంగా లభించే కాల్షియం కలిగిన ఆహారాన్ని తగు మోతాదులో తీసుకోవాలి.




## నారాయణ ఆస్పత్రికి ఉచిత బస్సులు

మంచి మనసు ఉండాలేగాని సేవకు ఎన్నో మార్గాలున్నాయి. అందులో పేదరోగులకు రవాణ వసతి ఒకటి. జిల్లాలోని 830 గ్రామాల నుంచి నిరుపేద రోగులు ఆసుపత్రికి వచ్చేందుకు ఉచిత రవాణ సదుపాయం ఉంది. నారాయణ ఆసుపత్రివారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఆయా రోజుల్లో బస్సు సదుపాయం కూడా కల్పిస్తున్నారు ఉదయం 8గంటలకు ఈ బస్సులు బయలుదేరుతాయి. ఈ బస్సు సదుపాయం సోమవారం అల్లూరు, ఏ.ఎస్ పేట పరిసర ప్రాంతవాసులకు, మంగళవారం కలువాయి తాటిపర్తి పరిసర ప్రాంతవాసులకు ఏర్పాటు చేశారు. బుధవారం రాపూరు, జలదంకి వాసులకు, గురువారం నెల్లూరుపాళెం, సైదాపురం వాసులకు, శుక్రవారం ఉదయగిరి, తూర్పుకంభంపాడు వాసులకు, శనివారం సింగపేట, వింజమూరు వాసులకు ఎంతగానో ఉపయోగ పడుతోంది.



# కామెర్లు ప్రమాదకారి

-డాక్టర్ ఎంజీ శ్రీనివాస్ (అసోసియేట్ ప్రొఫెసర్, (మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్)



**మనం కామెర్ల వ్యాధి గురించి తరచూ వింటుంటాం .ఇది చికిత్సకు లొంగని వ్యాధి కాదు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే దీన్ని నివారించవచ్చు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ప్రాణాలను బలిగొంటుంది. అందుకే దీన్ని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు.**

### కామెర్లు అంటే ఏమిటి ?

లివర్ వ్యాధికి గుర్తై బైలిరుబిన్ స్రవించి రక్తంలో కలిసి కళ్లు పసుపుపచ్చ గాను అరచేతులు కూడా పసుపుపచ్చగా కనిపిస్తాయి . మూత్రం కూడా పసుపుపచ్చగా వస్తుంది. ఈ లక్షణాలు ఉన్నట్లయితే కామెర్లు అంటారు.

ఈ వ్యాధికి గల కారణాలు వైరల్ ఇన్‌ఫెక్షన్ లివర్ కు సోకడం, అతిగా మద్యం తీసుకోవడం, గాల్ బ్లాడర్ లో రాళ్లు ఉండడం, లివర్‌కు క్యాన్సర్ సోకడం, కొన్ని మందుల దుష్ఫలితాల వలన కూడా ఈ వ్యాధి సోకవచ్చు.

### వ్యాధి లక్షణాలు

కళ్లు చర్మం పసుపుపచ్చగా మారడం. ఆకలి లేకపోవడం, వాంతులు వచ్చే విధంగా ఉండడం, శరీరం దురదగా ఉండడం, మూత్రం పసుపుపచ్చగా రావడం, జ్వరం రావడం, ఇంకా వ్యాధి తీవ్రత తో పొట్ట ఉబ్బిపోవడం, నీరు చేరడం, కాళ్లు చేతులు వాపులు రావడం, మతి భ్రమించి మాట్లాడడం.

### చికిత్స


ఈ వ్యాధికి అల్లోపతి, హోమియోపతి, ఆయుర్వేదంలో మంచి చికిత్స విధానాలున్నాయి. వైద్య చికిత్స కై అర్హత కలిగిన డాక్టర్లనే సంప్రదించాలి, నాటు వైద్యులను సంప్రదించకూడదు.

### ఆహారం

కామెర్లు వచ్చిన వ్యక్తి మంచి పోషక ఆహారం తీసుకోవాలి. సులభంగా జీర్ణమయ్యే ఆహారం అన్నము, ఆకుకూరలు, పండ్లు, పాలు, కోడిగుడ్డు తీసుకోవచ్చు. కొవ్వు పదార్థాలు తీసుకొనరాదు.

### నివారణ

భోజనం చేయటానికి ముందు మల విసర్జన తరువాత కాళ్లు చేతులను శుభ్రపరుచుకోవాలి. మరగబెట్టి చల్లార్చిన నీటిని తాగాలి, వ్యాక్సినేషన్ వేయించుకోవాలి, మద్యం, మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదు. చిన్నపాటి వ్యాయామం అవసరం, డాక్టరు సలహా లేకుండా ఏ మందులు వాడరాదు.




**తెలుసుకుందాం**

# 'వైద్య నారాయణం'తో ప్రజలకు ప్రయోజనం

మొదటి పేజీ తరువాయి

కేసులు రాష్ట్రంలో ఎక్కువమంది నారాయణ వైద్యశాల ద్వారా వినియోగించుకుంటున్నారు. ఇది అభినందనీయం. నారాయణ మెడికల్ డైరెక్టర్ డా॥ జి.సుబ్రహ్మణ్యం చాలా అవగాహన కలిగిన వ్యక్తి. ఆయన వీటన్నింటిని పరిశీలిస్తారని ఆశిస్తున్నాం. నారాయణ ఆసుపత్రికి బస్సు సదుపాయం గురించి ఆయన ఒక ప్రతిపాదనను తెచ్చారు. దాన్ని తప్పకుండా పరిశీలిస్తానన్నారు. డీసీహెచ్ఎస్ డా॥ నిర్మలమ్మ మాట్లాడారు. నారాయణ వైద్యశాల వైద్యపరంగా పత్రికను తేవడం బహుశ రాష్ట్రంలోనే మొదటిది కావచ్చు. ఇది ప్రజలకు అవగాహనను కలిగించి ప్రయోజనాత్మకంగా మారుతుంది. అలాగే ఆసుపత్రిల్లో ఎన్ని సౌకర్యాలు ఉన్నాయనేది తెలియజేస్తుంది. ఇది ఒక విధంగా సేవా కార్యక్రమం. ఇటువంటి పత్రికలు మరెన్నో రావాలని అభిప్రాయపడ్డారు.

నారాయణ వైద్య సంస్థల డైరెక్టర్ డా॥ గంగపట్నం సుబ్రహ్మణ్యం మాట్లాడారు. నాణ్యమైన వైద్య ప్రమాణాలతో తమ సంస్థ పనిచేస్తుంది. పేదల పట్ల ప్రత్యేక దృష్టిని సారించింది. పేదలకు సేవ చేయడంలో తాము మొదటి స్థానాన్ని ఆక్రమిస్తాం. దాన్ని నిలుపుకోవడానికి సదా కృషి చేస్తాం. పేద రోగులు నారాయణ ఆసుపత్రికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వారికి బస్సు సదుపాయాన్ని కల్పించే విషయంలో జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిని చేస్తున్నామని తెలిపారు.

నారాయణ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వీరనాగిరెడ్డి మాట్లాడారు. వైద్య నారాయణం పత్రిక వైద్యపరంగా అన్ని విషయాల్లో అవగాహన కలిగిస్తుంది. తమ ఆసుపత్రి రాష్ట్రంలో ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ అనే విభాగం కేవలం తమ ఆసుప్రతిలోనే ఉంది. దీన్ని ఎన్నో ఆసుపత్రులు ఆదర్శంగా తీసుకున్నాయని తెలిపారు.

నారాయణ వైద్య కళాశాల కోఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్ మాట్లాడారు. 13ఏళ్లుగా తమ వైద్య కళాశాల రోగుల నిరంతర మేలుకు కృషిచేస్తుంది. ఎప్పటికప్పుడు అధునాతన యంత్రాలను సమకూర్చుకుంది. అంతర్జాతీయ ప్రమాణాల దిశగా కృషి చేస్తుంది. దూర దృష్టితో సమీక్షల ద్వారా పరిశోధనా రంగాల్లో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నారాయణ ఆసుపత్రి ఏజీఎం చౌకచెర్ల భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. ఈ పత్రిక సమగ్ర రూపానికి 2, 3నెలలుగా కసరత్తు చేశాం. దీనిని ఐఎంఎ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్ఎంపీలు, పీఎంపీలు, గ్రంథాలయాలు, గ్రామ పంచాయతీలకు పంపుతున్నాం. పొరుగు జిల్లాల్లో ఇది అందరికి వైద్యసమాచార దర్శిని అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, సీఈవో వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఫయాజ్ పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ పి. నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు.

# కొత్త బలగం

**నారాయణ ఆస్పత్రిలో ఎందరో కొత్త వైద్యులు సైనికుల్లా వచ్చి చేరుతున్నారు.**

డాక్టర్ బెల్లం భరణి : సీనియర్ రెసిడెంట్ (జనరల్ మెడిసిన్)



ఎం.బి.బి.ఎస్, ఎస్.నిజలింగప్ప మెడికల్ కాలేజి, భాగల్‌కోట్, కర్నాటక, ఎం.డి.శ్రీరామచంద్ర భోరజ్ మెడికల్ కాలేజి, కటక్, ఒరిస్సా


డాక్టర్ ఎన్.వి.గౌరిశంకర్ రెడ్డి: అసిస్టెంట్ ప్రొఫెసర్ (జనరల్ మెడిసిన్)



ఎం.బి.బి.ఎస్, (నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు. ఎం.డి (కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, శ్రీపురం, నార్కెట్‌పల్లి, నల్గొండ జిల్లా

అనుభవం : ఒక ఏడాది

# వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : ప్రొఫెసర్ జి.వీరనాగిరెడ్డి |
| స్వస్థలం | : ఆళ్లగడ్డ (కర్నూలు జిల్లా) |
| ఎంబీబీఎస్ | : ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్(1975) |
| డీఎఫ్ఎం | : కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు (1979) |
| ఎండీ | : గుంటూరు మెడికల్ కాలేజి (1987) |
| అధ్యాపకుడిగా | : 25 ఏళ్ల అనుభవం (ఫోరెన్సిక్ మెడిసిన్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యకళాశాలల్లో |
| ఆచార్యుడిగా | : పదేళ్లు |
| ప్రస్తుతం | : నారాయణ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ |
| ప్రత్యేకత | : ఫోరెన్సిక్ మెడిసిన్‌లో నిష్ణాతులు |
| ఎగ్జామినర్ | : ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల్లోని పలు వైద్య యూనివర్శిటీల ఫోరెన్సిక్ మెడిసిన్ విద్యార్థులకు |
| నిర్వాహకుడు | : 2010లో సిమ్లాలో దక్షిణ భారత మెడికో లీగల్ సదస్సు |
| పత్రాల సమర్పణ | : ప్రాంతీయ, జాతీయ సదస్సుల్లో |
| అభినందనలు | : జుడిషియల్, పోలీస్ విభాగాల నుంచి |
| లక్ష్యం | : నారాయణ వైద్యకళాశాలను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడం |

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ

అల్ట్రా మోడరన్ లేబొరేటరి

డిజిటల్ రేడియాలజి

నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికి త్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ పి. నరసింహారెడ్డి, (మెడికల్ సూపరింటెండెంట్), | 9440291048 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |